RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in




సంపుటి -13 సంచిక - 453 | 21 శుక్రవారం ఆగస్టు 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--

## రాహుల్ గాంధీకి హరీశ్ రావు లేఖ..

### పొంగులేటిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్



తెలంగాణలోని రెవెన్యూ శాఖలో నిషేధిత భూముల (22ఏ) పేరుతో బహిరంగంగా దందాలు, వేధింపులు సాగుతున్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు సంచలన బహిరంగ లేఖ రాశారు. ఈ అక్రమాలకు కేంద్ర బిందువుగా ఉన్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని తక్షణమే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు.చట్టప్రకారం నిషేధిత భూముల రిజిస్ట్రేషన్లు అడ్డుకోవాల్సిన 22ఏ నిబంధనను, ప్రైవేట్ ఆస్తులపై కావాలనే కృత్రిమ వివాదాలు సృష్టించి డబ్బులు గుంజడానికి వాడుకుంటున్నారని హరీశ్ రావు మండిపడ్డారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ నుంచి ప్రారంభించి హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లో హెచ్ఎండీఏ (ఎవీణూ) అనుమతులు ఉన్న వేలాది ప్లాట్లు, నివాసాలను ఏకపక్షంగా నిషేధిత జాబితాలో చేర్చి సామాన్యులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాల క్రితమే క్రమబద్ధీకరించిన అర్బన్ ల్యాండ్ సీలింగ్ (ఖూజ) భూములను, క్లియర్ రిజిస్టర్డ్ పత్రాలు ఉన్న ఆస్తులను మళ్లీ నిషేధిత జాబితాలో చేర్చడం తీవ్ర దుర్మార్గమని విమర్శించారు.రెవెన్యూ శాఖలో ఏకంగా 30 శాతం కమీషన్ల రాకెట్ నడుస్తోందని హరీశ్ రావు ఆరోపించారు. ఒకసారి 22ఏ జాబితాలో పెట్టిన భూములను మళ్లీ తొలగించాలంటే మార్కెట్ విలువలో 30 శాతం కమీషన్లు ఇవ్వాలని దళారులు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. ప్రత్యేకించి ఓఆర్ఆర్ పరిసరాల్లో ఉన్న అత్యంత విలువైన భూములను బ్లాక్ చేసి, రాజకీయ పలుకుబడి ఉన్న బినామీ సంస్థలతో 50:50 జాయింట్ డెవలప్‌మెంట్ అగ్రిమెంట్లకు ఒప్పుకోవాలని యజమానులపై ఒత్తిడి తెస్తున్నారని ధ్వజమెత్తారు. యాదాద్రి జిల్లాలో 40 వేల ఎకరాలను ఈ జాబితాలో పెట్టారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వయంగా బయటపెట్టినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటివరకు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి 22ఏ జాబితాలో కొత్తగా చేర్చిన, అలాగే తొలగించిన ప్రతి భూమి వివరాలపై హైకోర్టు మాజీ న్యాయమూర్తితో స్వతంత్ర విచారణ, ఫోరెన్సిక్ ఆడిట్ జరిపించాలని కోరారు. జిల్లాల వారీగా ఈ నిషేధిత భూముల జాబితాను పబ్లిక్ డొమైన్‌లో ఉంచి పారదర్శకత నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. ఒక అవినీతి మంత్రిని కాపాడేందుకు ప్రజల నమ్మకాన్ని పణంగా పెడుతున్నారని, రాహుల్ గాంధీ వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

## మోదీ, అమిత్ షాల రాజకీయ

# అధ్యాయం ముగిసింది

### : రాహుల్ గాంధీ



- ఎన్డీయేలో బీజేపీ ఆధిపత్యం క్షీణించిందన్న రాహుల్
- మోదీ, అమిత్ షా రాజకీయ ఆధిపత్యం తగ్గిందని వ్యాఖ్య
- కాంగ్రెస్, ఇండియా కూటమి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని వెల్లడి

లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలపై మరోసారి విమర్శలు గుప్పించారు. ఎన్డీయేలో బీజేపీ రాజకీయ ఆధిపత్యం క్షీణించిందని... మోదీ, అమిత్ షా రాజకీయ ప్రయాణం ముగిసిపోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.కేంద్రంలో బీజేపీకి స్వతంత్రంగా మెజారిటీ లేకపోవడం వల్ల ఆ పార్టీ రాజకీయ శక్తి, పట్టు పూర్తిగా తగ్గిపోయాయని ఆయన విమర్శించారు. గతంలో చూపిన రాజకీయ ఆధిపత్యాన్ని మోదీ, అమిత్ షా జోడీ ఇప్పుడు కోల్పోయిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్షంగా కాంగ్రెస్ పార్టీ, 'ఇండియా' కూటమి మరింత వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని వెల్లడించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల సమస్యలపై పోరాటాన్ని మరింత తీవ్రతరం చేయాలని, రాబోయే సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## కొండా సుస్మిత, చిన్నారెడ్డి వ్యాఖ్యలపై మహేశ్ గౌడ్ ఆగ్రహం



తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణే ప్రధానమని, ఎంతటి వారైనా హద్దులు దాటి మాట్లాడితే చర్యలు తీసుకుంటామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డిపై కొండా సుస్మిత (మంత్రి కొండా సురేఖ కుమార్తె), కాంగ్రెస్ ఎమ్మెల్యేపై సీనియర్ నేత చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.కొండా సుస్మిత వ్యవహారంలో ఆమె తల్లి, మంత్రి కొండా సురేఖకు ఇప్పటికే షోకాజ్ నోటీసులు జారీ చేసి వివరణ కోరామని తెలిపారు. వారు ఇచ్చే వివరణ ఆధారంగా క్రమశిక్షణా కమిటీ సిఫార్సుల మేరకు తగిన చర్యలు ఉంటాయని చెప్పారు. ఎవరికి వారు తమకు తామే అభ్యర్థులుగా ప్రకటించుకోవడం సరికాదని చురకలంటించారు. కాంగ్రెస్‌లో సీట్ల కేటాయింపుకు స్పష్టమైన నియమావళి, ఎన్నికల కమిటీలు ఉంటాయని, అందరూ పార్టీ నిర్ణయానికే కట్టుబడి ఉండాలని స్పష్టం చేశారు.22ఏ భూముల వ్యవహారంలో కింది స్థాయిలో జరిగిన పొరపాటుపై ప్రతిపక్షాలు కావాలనే బురద జల్లుతున్నాయని మండిపడ్డారు. ఈ విషయం తమ ప్రభుత్వం దృష్టికి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెంటనే సరిదిద్దాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.

## జగన్‌కు ఏపీపీఎస్సీ, డీఎస్సీకి తేడా తెలియదు

### : మంత్రి నారా లోకేశ్



మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ పై రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్‌కు ఏపీపీఎస్సీ, డీఎస్సీల మధ్య గల వ్యత్యాసం కూడా తెలియదని, ఆ అజ్ఞానం వల్లే గత ప్రభుత్వ హయాంలో నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఈ మేరకు జగన్ పాత ప్రెస్ మీట్ వీడియోను లోకేశ్ గురువారం 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు.

"ఏపీపీఎస్సీ అంటే ఏమిటో తెలియదు, డీఎస్సీ అంటే ఏమిటో తెలియదు. రెండూ ఒకటే అని జగన్ భావిస్తున్నారు" అంటూ లోకేశ్ తన పోస్ట్‌లో ఎద్దేవా చేశారు. రాష్ట్రంలోని నియామక వ్యవస్థలపై జగన్‌కు ఉన్న అవగాహన లోపం వల్లే గత ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీని కూడా నిర్వహించలేకపోయారని విమర్శించారు. ఉద్యోగ నియామకాలపై అసెంబ్లీలో జరిగే చర్చ నుంచి కూడా జగన్ పారిపోతున్నారని ఆక్షేపించారు.

ఏపీపీఎస్సీ (ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్), డీఎస్సీ (జిల్లా ఎంపిక కమిటీ)... ఈ రెండు వేర్వేరు వ్యవస్థలనే కనీస పరిజ్ఞానం కూడా జగన్‌కు లేదని లోకేశ్ విమర్శించారు. తన పోస్టుకు #DSCFakesByYCP, #JaganAPPSCrecruitmentScam వంటి హ్యాష్‌ట్యాగ్‌లను కూడా ఆయన జతచేశారు.

### రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన వెనుక

## దేశవ్యతిరేక శక్తులు

### : ధర్మపురి అర్వింద్



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనల లక్ష్యంగా నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కార్పొరేట్ పెట్టుబడుల సేకరణ పేరుతో రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్న విదేశీ పర్యటనలన్నీ భారత్‌పై విద్వేషం చిమ్మే వర్గాలతోనే సాగుతోందని ఆయన ఆరోపించారు. జార్జ్ సోరోస్ వంటి భారత్ వ్యతిరేక భావజాలం కలిగిన వ్యక్తులు, సంస్థల నిధులతో నడిచే వేదికల వద్దకే సీఎం వెళుతున్నారని విమర్శించారు. దేశవ్యతిరేక ఐడియాలజీ ఉన్న సంస్థలను కలవడంలో అంతర్యం ఏంటని ప్రశ్నించారు.అలాగే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను హెచ్చరిస్తూ... గతంలో వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో రాజకీయ నాయకుల మాటలు విని పలువురు అధికారులు చివరకు జైలుపాలు కావాల్సి వచ్చిందని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి వల్ల అధికారులకు ఎటువంటి రక్షణ ఉండదని, భవిష్యత్తులో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. వచ్చే 2029 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ భారీ మెజారిటీతో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## నా కుమార్తె వ్యాఖ్యలు పూర్తిగా వ్యక్తిగతం

### : క్రమశిక్షణ కమిటీకి మంత్రి కొండా సురేఖ వివరణ



సీఎం రేవంత్ రెడ్డి, పరకాల నియోజకవర్గంపై తన కుమార్తె సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా ఆమె వ్యక్తిగత అభిప్రాయాలని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ జారీ చేసిన నోటీసులకు స్పందిస్తూ, హైదరాబాద్‌లోని కమిటీ ఎదుట హాజరై ఈ మేరకు తన వివరణను సమర్పించారు.తన కుమార్తె అయినంత మాత్రాన ఆమె వ్యక్తం చేసిన రాజకీయ, వ్యక్తిగత అభిప్రాయాలకు మరొకరిని బాధ్యులను చేయడం సముచితం కాదని, అది సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని ఈ సందర్భంగా సురేఖ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం, పీసీసీ నాయకత్వం, పార్టీ క్రమశిక్షణా నియమావళిపై తనకు సంపూర్ణమైన గౌరవం, విశ్వాసం ఉన్నాయని స్పష్టం చేశారు.ఈ వ్యవహారంలో తన ప్రమేయం ఏమాత్రం లేదని... ప్రజాస్వామ్య విలువలు, వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని తనకు జారీ చేసిన షోకాజ్ నోటీసును ఉపసంహరించుకోవాలని కమిటీకి విజ్ఞప్తి చేశారు.

### సీఎం నివాసం ఉండే ప్రాంతాన్ని కూడా నిషేధిత

## జాబితాలోకి తెచ్చారు : లక్ష్మణ్



తెలంగాణలో 22ఏ నిషేధిత భూముల జాబితా ఆధారంగా భారీ భూదందాలు, దోపిడీ జరుగుతున్నాయని ఆరోపిస్తూ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు.22ఏ భూముల విషయంలో తప్పులు జరిగాయని ఒప్పుకుని మంత్రి క్షమాపణలు చెప్పడంపై లక్ష్మణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం అధికారులపై నెపం తోసి తప్పించుకోలేరని, ఎవరి ఆదేశాల మేరకు లక్షలాది మంది ప్రజల భూములను నిషేధిత జాబితాలో పెట్టారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 22ఏ భూముల కేటాయింపులు, తొలగింపుల్లో వేల కోట్ల రూపాయల దందాలు జరుగుతున్నాయని, దీనిపై సీబీఐతో విచారణ జరిపించాలని కోరారు. ఈ అంశంపై కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలు జోక్యం చేసుకుని చర్యలు తీసుకోవాలన్నారు.మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సైతం 22ఏ జాబితాపై బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేశారని లక్ష్మణ్ గుర్తుచేశారు. ఏకంగా సీఎం రేవంత్ రెడ్డి నివాసం ఉండే ప్రాంతాన్ని కూడా ఈ నిషేధిత జాబితాలోకి చేర్చారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చని విమర్శించారు.బీఆర్ఎస్ హయాంలో 22 లక్షల ఎకరాలు నిషేధిత జాబితాలో ఉంటే, కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా కోటి ఎకరాలను ఈ పరిధిలోకి తెచ్చిందని ఆరోపించారు. ప్రభుత్వం ప్రజల ఆస్తులను కాపాడటంలో విఫలమైందని, కాంగ్రెస్ పాలన రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మారిందని మండిపడ్డారు.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in


# ఆదిభట్ల సర్కిల్ 15 లో స్వీపింగ్ మెషిన్ ఆచూకీ ఏది?

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 20:-
తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో ప్రజాధనంతో రూ.71 లక్షలు వెచ్చించి కొనుగోలు చేసినట్లు చెబుతున్న స్వీపింగ్ మెషిన్ వ్యవహారంపై బీజేపీ నాయకులు ఆందోళన చేపట్టారు. గురువారం ఆదిభట్ల రాగన్నగూడ సర్కిల్‌లోని డిప్యూటీ కమిషనర్ కార్యాలయం ఎదుట బీజేపీ 53, 56 డివిజన్ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వీపింగ్ మెషిన్ ఎక్కడ ఉందంటూ నినాదాలు చేశారు.మున్సిపాలిటీ పరిధిలో రోడ్ల పరిశుభ్రత కోసం భారీ మొత్తంతో యంత్రాన్ని కొనుగోలు చేసినట్లు రికార్డుల్లో ఉన్నప్పటికీ, ఇప్పటివరకు అది ప్రజలకు కనిపించలేదని బీజేపీ నాయకులు ఆరోపించారు. కొనుగోలు ప్రక్రియ, నిధుల వినియోగం, మెషిన్ నిర్వహణకు సంబంధించిన వివరాలను అధికారులు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా అధ్యక్షులు రాజు భూపాల్ గౌడ్ మాట్లాడుతూ ప్రజాధనంతో కొనుగోలు చేసిన యంత్రం ప్రజలకు అందుబాటులో లేకపోవడంపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. వాస్తవాలు వెలుగులోకి వచ్చే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ యాదవ్, నోముల దయానంద గౌడ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే కొత్త అశోక్ గౌడ్, కొత్త రామ్ రెడ్డి, బచ్చిగళ్ల రమేష్, కొంద్రు పురుషోత్తం, కరాడి శ్రీలత అనిల్, మాజీ కౌన్సిలర్, అర్జున్ గౌడ్, మాజీ సర్పంచ్ బల్దేవ్ రెడ్డి, యూసుఫ్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, గుండ దాసు, పాపయ్య గౌడ్ మహిళలు మాజీ కౌన్సిలర్లు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# విద్యార్థుల భవిష్యత్తుకు బీఆర్ఆర్ ఫౌండేషన్ అండ

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 20:-
ఇబ్రహీంపట్నం: విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడంతో పాటు వారి భవిష్యత్తుకు బాటలు వేయాలనే లక్ష్యంతో బీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఇబ్రహీంపట్నంలోని బాలికల ఉన్నత పాఠశాల, యూపీఎస్ పాఠశాలలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో బూడిద రామ్‌రెడ్డి సొంత నిధులతో సుమారు రూ.6 లక్షల వ్యయంతో నిర్మించిన సభా వేదికలు, తరగతి గదులను ప్రారంభించారు. అనంతరం పాఠశాల ఆవరణల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బూడిద రామ్‌రెడ్డితో పాటు స్థానిక కౌన్సిలర్లు చిలుకల బుగ్గ రాములు, కొంద్రు ప్రవీణ్, కొండిగారి త్రిలోక్, మంద జయమహేశ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని సూచించారు. లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదలతో ముందుకు సాగితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని పేర్కొన్నారు. తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బూడిద అక్షయరెడ్డి, మాజీ సర్పంచ్ చిలుకల యాదగిరి, ఉప సర్పంచ్ బూడిద నర్సింహారెడ్డి, మడుపు గోపాల్, చెరుకూరి రవీందర్, పున్నం రాము, ఓరుగంటి రాములు గౌడ్, వట్టిపల్లి రాంరెడ్డి, మడుపు వివేక్, మంత్రి శ్రీనివాస్, శ్రావణ్‌తో పాటు యువత, మహిళలు, విద్యార్థులు, స్థానిక పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయం

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 20:-
తుర్కయంజాల్: భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకుని తుర్కయంజాల్ డివిజన్56 పరిధిలోని తుర్కయంజాల్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. రాజీవ్‌గాంధీ చిత్రపటానికి టీపీసీసీ కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశాన్ని ఆధునిక ప్రగతి వైపు నడిపించడంలో రాజీవ్‌గాంధీ కీలక పాత్ర పోషించారని అన్నారు. ముఖ్యంగా యువతకు ప్రాధాన్యత కల్పించడంతో పాటు సాంకేతిక రంగంలో ఆయన తీసుకొచ్చిన మార్పులు దేశ అభివృద్ధికి బలమైన పునాది వేశాయని పేర్కొన్నారు. ఆధునిక భారత నిర్మాణంపై రాజీవ్‌గాంధీకి ఉన్న దూరదృష్టి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. దేశ ఐక్యత, అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో తుర్కయంజాల్, తొర్రూర్ డివిజన్ల అధ్యక్షులు ఓర్సు శ్రీనివాస్, కోశిక ఐలయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సామ భీంరెడ్డి, దాసరి సుధాకర్‌రెడ్డి, కుంట గోపాల్‌రెడ్డి, కొంతం వెంకట్‌రెడ్డి, భద్రయ్య, గిరి తదితరులు పాల్గొన్నారు. యువజన కాంగ్రెస్ నాయకులు కొత్తకుర్మ యశ్వంత్, గుడ్ల అర్జున్, చెక్క ధన్‌రాజ్, చెక్క ప్రశాంత్, వెంకట్ తదితరులు హాజరై రాజీవ్‌గాంధీకి నివాళులర్పించారు.



# ఉత్తమ సేవలకు పోలీసు అధికారులకు సన్మానం

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 20:-
ఇబ్రహీంపట్నం: విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించిన పోలీసు అధికారులను ఎలిమినేడు గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు బజారు భిక్షపతి, వార్డు సభ్యుడు గట్టు విజయేందర్ ఘనంగా సత్కరించారు. ప్రభుత్వం నుంచి ఉత్తమ సేవా పతకాలు అందుకున్న ఇబ్రహీంపట్నం ఏసీపీ కె.వి.పి. రాజు, ఎస్‌హెచ్‌ఓ మహేందర్ రెడ్డిని గురువారం ఏసీపీ కార్యాలయంలో కలిసి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. పోలీసు శాఖలో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల భద్రతకు విశేష కృషి చేస్తున్న అధికారులకు ప్రభుత్వం గుర్తింపు ఇవ్వడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న పోలీసు అధికారుల సేవలు ప్రశంసనీయమని అన్నారు. ఉత్తమ సేవలకు గుర్తింపుగా లభించిన పతకాలు మరింత ఉత్సాహంతో విధులు నిర్వర్తించేందుకు స్ఫూర్తినిస్తాయని తెలిపారు.





## ఘనంగా స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గారి జయంతి వేడుకలు....

హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్
చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి 82 వ జయంతి వేడుకలు కేక్ కట్ చేసి చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసారు అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్ మాట్లాడుతూ ఆగస్టు 20 1944 సంవత్సరంలో ముంబైలో ఫిరోజ్ గాంధీ ఇందిరా గాంధీ దంపతులకు రాజీవ్ గాంధీ జన్మించాడు ఉన్నత చదువులు ముగించుకొని భారత దేశానికి వచ్చిన రాజీవ్ గాంధీ గారు కమర్షియల్ పైలెట్ గా ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో పనిచేసి 31 అక్టోబర్ 1984న తల్లి ఇందిరాగాంధీ హత్య జరిగిన తరువాత భారత దేశ 6వ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి దేశానికి సేవా చేశాడు దేశంలోకంప్యూటరికరణ ,టెలికాం రంగానికి పెద్దపీట వేసి ఆధునిక సాంకేతికకు బాటలు వేశారు యువత రాజకీయాల్లోకి రావాలని 61వ రాజ్యాంగ సవరణ చేసి 21 నుండి 18 ఏళ్ల వయస్సు కుదింపు చేసిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని అన్నారు దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన గాంధీ కుటుంబానికి దేశ ప్రజలు అండగా నిలిచి రాబోయే రోజుల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకువచ్చి రాహుల్ గాంధీ గారిని ప్రధాని చేసే కొరకు అందరూ కలిసి రావాలని అన్నారు...ఈ కార్యక్రమంలో~ావీజ ఛైర్మన్ గుమ్మడి శ్రీదేవికాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుకల రాయకోమురు నైన్ పాక సర్పంచ్ నక్క భాస్కర్ టౌన్ అధ్యక్షులు గంగాధర రవీందర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లకొండ కుమార్ మాజీ ఎంపీటీసీ కట్కూరి పద్మ నరేందర్ గుర్రపు సునీత తిరుపతి వార్డు మెంబర్ శనిగరపు మొగిలి క్యాతం మార్కండేయ అరెపెల్లి నరసింహారాములు దబ్బెట రవి కంచర్ల కిష్టయ్య కంకణాలు శంకర్ తీగల నాగరాజు పిట్టల సాంబయ్య బుర్ర మల్లేష్ సరిగొమ్ముల సదయ్య యూత్ నాయకులు గుండా దినేష్ ఏకు కిషన్ కట్కూరి సుమన్ తదితరులు పాల్గొన్నారు...




# రెవెన్యూ అధికారిపై ఏసీబీ దాడులు.

## 15 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు





హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 20:-
రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం: ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణల నేపథ్యంలో రెవెన్యూ శాఖకు చెందిన అధికారి శ్రీనివాస్‌రెడ్డిపై అవినీతి నిరోధక శాఖ అధికారులు గురువారం సోదాలు నిర్వహించారు. ఇబ్రహీంపట్నం ఆర్డీఓ కార్యాలయంలో ఏవోగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి గతంలో మహేశ్వరం తహసీల్దార్‌గా పనిచేసినట్లు సమాచారం.ఆయనకు సంబంధించిన నివాసాలు, కార్యాలయాలు, ఇతర ఆస్తుల ప్రాంతాల్లో కలిపి సుమారు 15 చోట్ల ఏసీబీ అధికారులు ఏకకాలంలో తనిఖీలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఆదాయ వనరులతో పోలిస్తే ఆస్తులు అధికంగా ఉన్నాయన్న ఫిర్యాదుల నేపథ్యంలో ఈ సోదాలు చేపట్టినట్లు సమాచారం. సోదాల్లో భాగంగా స్థిర, చరాస్తులకు సంబంధించిన పత్రాలు, బ్యాంకు ఖాతాలు, ఆర్థిక లావాదేవీల వివరాలు, ఇతర ముఖ్యమైన రికార్డులను అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలిసింది.సోదాల సందర్భంగా లభించిన పత్రాలు, ఆస్తుల వివరాలను అధికారులు నమోదు చేస్తున్నట్లు సమాచారం. వివిధ ప్రాంతాల్లో కొనసాగుతున్న తనిఖీల అనంతరం లభించిన ఆధారాలను అధికారులు పరిశీలించి తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అయితే సోదాల్లో ఇప్పటివరకు ఏమేమి లభించాయన్న విషయంపై అధికారికంగా ఎలాంటి పూర్తి వివరాలు వెల్లడికాలేదు. ఏసీబీ అధికారులు అధికారిక ప్రకటన చేసిన తర్వాతే కేసుకు సంబంధించిన పూర్తి సమాచారం స్పష్టమయ్యే అవకాశం ఉంది.

## పేదలకు ఇళ్ల స్థలాల కోసం సీపీఎం పోరుబాట



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 20:-
ఇబ్రహీంపట్నం: అర్హత కలిగిన నిరుపేదలందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి హోలేటి ఎల్లయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ.. హయత్‌నగర్ మండలం సాహెబ్‌నగర్ పరిధిలోని సర్వే నంబర్ 71లో ఉన్న సుమారు 25 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇళ్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై తమ పార్టీ ఆధ్వర్యంలో అనేక సంవత్సరాలుగా ప్రజా ఉద్యమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. గతంలో పేదలపై కేసులు నమోదు చేసి జైలుకు పంపినా, సమస్య పరిష్కారం కోసం పోరాటాన్ని విరమించలేదన్నారు. గత ఏడాది వేలాది మందితో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించకపోతే భవిష్యత్‌లో మరింత పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. స్పందించిన కలెక్టర్.. ఇబ్రహీంపట్నం, కందుకూరు ఆర్డీవోల ద్వారా అర్హులైన పేదల జాబితాను సేకరించి, క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి నివేదిక అందించాలని ఆదేశించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ముసలయ్య, మల్లెపాక వీరయ్య, మోషం నరహరి, భూష రాజు కాశయ్య, తడబోయిన కృష్ణమూర్తి, దాసరి కురుమయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులే లక్ష్యం..

## తప్పుడు ప్రచారంపై హెచ్చరిక

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 20:-
ఇబ్రహీంపట్నం: నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామంలో గురువారం ఆయన పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించడంతో పాటు మరికొన్ని పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం పంచాయతీ సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రూ.50 లక్షల వ్యయంతో నిర్మించిన భూగర్భ డ్రైనేజీ, రూ.5 లక్షలతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డును ప్రారంభించారు. మరో రూ.20 లక్షలతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ, రూ.10 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన ఇళ్లలో లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో నియోజకవర్గ అభివృద్ధిపైనే ప్రధానంగా దృష్టి పెట్టానన్నారు. అయితే కొందరు సామాజిక మాధ్యమాల్లో తనపై, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరిస్తే ఇకపై తగిన విధంగా స్పందిస్తామని హెచ్చరించారు. అభివృద్ధి పనులకు ఆటంకం కలిగించే ప్రయత్నాలను ప్రజల సహకారంతో తిప్పికొడతామని స్పష్టం చేశారు.



# పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా లింగంపేట నరేందర్ గౌడ్





మెదక్,ఆగస్టు20(హైద్రాబాద్ ఎస్టేట్):పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీని గురువారం రోజు మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎన్నుకున్నట్లు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ తెలిపారు.పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా లింగంపేట నరేందర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా కన్నెగంటి వెంకట క్రిష్ణ (నాని,లక్ష్మీనగర్),హీరాలాల్ (డాక్య తండా),రవి(పాడిచన్ పల్లి తండా),రాజశేఖర్ (అరెపల్లీ), ట్రెజరర్ గా కొనిశీటి రాజేందర్ (కుర్తివాడ),ప్రధాన కార్యదర్శులుగా నీరుడి రమణ(చీకోడ్),బ్యాగరి బాబు(గాంధారి పల్లి),సాలె హనుమంతు(కొడపాక),భూమన్నల రవీందర్ (సీతానగర్), ముచ్చ బాగయ్య(ఆర్కెల),పుట్టల దుర్గయ్య (గాజుల గూడెం),కార్యదర్శులుగా చాకలి నర్సింలు (నార్సింగి),కుర్మ నాగరాజు(ముద్దాపురం),లక్ష్మపురం మల్లేశం(పాత లింగయ్య పల్లి), పిల్లుట్ల పోచయ్య (దౌలా పూర్),కట్ట సుధాకర్ (రామతీర్థం),తిప్పపురం రమేష్ గౌడ్(కొత్తపల్లి), తలారి యాదగిరి(నాగ్సన్ పల్లి),బొల్లి కిరణ్ (యూసుఫ్ పేట), బానోత్ రాజు(మోదల కుంట తండా), కర్రోళ చంద్రశేఖర్(బాచారం) లను ఎన్నుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీజేపీ చిట్యాల మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్



హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్

చిట్యాల మండలం ఏలేటి రామయ్యపల్లి గ్రామానికి చెందిన బీజేపీ బూత్ అధ్యక్షులు బుర్రి తిరుపతి గారి తల్లి గారు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న బీజేపీ చిట్యాల మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ గారు ఏలేటి రామయ్యపల్లి గ్రామానికి వెళ్లి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని కోరారు.మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.

# రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

## కొనయిమాకులలో ఘనంగా నివాళులు



గీసుకొండ, ఆగష్టు 20 హైదరాబాద్ ఎస్టేట్:

మండలంలోని కొనయిమాకుల స్టేజి వద్ద స్వర్గీయ రాజీవ్‌గాంధీ 82వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాడి శివ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్ ఆకుల రుద్రప్రసాద్, మండల సమన్వయ కమిటీ సభ్యులు దూల వెంకన్న, కూసం రమేష్, సర్పంచులు వజ్ర రాజు, కక్కెర్ల సుభాష్, ఒగ్గే మౌనిక, ప్రశాంత్, జన్ను దివ్య, భారతి, కన్నెబోయిన యమున, ప్రవీణ్, గాలి యాకయ్య, తిరుమల్‌రెడ్డి, అర్పిత, దిలీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పోటీ చేసిన సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బీఎల్ఏలు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీఓ 97ను రద్దు చేయాలి

## ‘శక్తి’ పథకాన్ని ఉపసంహరించుకోవాలి..

## పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలి: కొరపల్లి రాజేష్



హనుమకొండ, ఆగష్టు 20 హైదరాబాద్ ఎస్టేట్:

తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ‘శక్తి’ పథకం, పాలిటెక్నిక్ కళాశాలల పునర్వ్యవస్థీకరణపై విద్యార్థుల్లో తీవ్ర ఆందోళన నెలకొంటోందని బీఆర్ఎస్వీ నాయకుడు కొరపల్లి రాజేష్ అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే నిర్ణయాలను ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకోవడం సరికాదని విమర్శించారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు బీటెక్ సహా ఉన్నత విద్యను అభ్యసించే అవకాశాలు దెబ్బతినకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొరపల్లి రాజేష్ మాట్లాడుతూ.. జీఓ నం.97తో పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని, దీనివల్ల విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతినే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పాలిటెక్నిక్ కళాశాలల పునర్వ్యవస్థీకరణ, ‘శక్తి’ పథకం అమలుపై విద్యార్థులు, విద్యారంగ నిపుణులు, సంబంధిత వర్గాలతో ప్రభుత్వం సమగ్రంగా చర్చించాలని కోరారు. విద్యార్థుల ఉన్నత విద్యా అవకాశాలను పరిరక్షించడంతో పాటు వారి భవిష్యత్తుకు భరోసా కల్పించే విధంగా నిర్ణయాలు ఉండాలని అన్నారు. ‘శక్తి’ పథకంతో పాటు జీఓ నం.97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్ణయాలను ఉపసంహరించుకోకపోతే బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని కొరపల్లి రాజేష్ హెచ్చరించారు.

# RB న్యూస్ చానల్ విలేఖరి రవి తేజ పై దాడి చేసిన నిందితులను అరెస్టు చేయడంలో జాప్యమేందుకు..?

## అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య



భూపాలపల్లి... జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ 100పడకల ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న దళిత విలేకరి =దీ. న్యూస్ ఛానల్ చిట్యాల రిపోర్టర్ పుల్ల రవితేజను అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వివిధ మండలాల నాయకులు ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు ఈరోజు పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య , ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు పుల్ల అశోక్ లు మాట్లాడుతూ దాడి జరిగి 5 రోజులు అవుతున్న ఇప్పటికి ఆ వ్యక్తులను అందరిని అరెస్టు చేయక జాప్యం చేయడం లో అంతర్యం ఏమిటి , అన్నారు, ఇంటిపై దాడి చేసి ఇంట్లో ని వస్తువులను ధ్వంసం చేసి మహిళలను మెడబట్టి గెంటిటివేసి బెదిరించడం ఇంత దుర్మార్గమైన పని మరెక్కడా లేదనీ మండిపడ్డారు . ఇంత దుర్మార్గమైన సంఘటనను అంబేద్కర్ యువజన సంఘం తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. లొకేషన్ ఆధారంగా స్పాట్ లో ఉన్న వ్యక్తులను అరెస్ట్ చేస్తామని చెప్పడం అసలైన ముద్దాయిని తప్పించడమే తప్ప మరొకటి కాదన్నారు. సంబంధించిన అధికారులు ఈ కేసును నీరు కార్చడం కోసమే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అసలైన వ్యక్తిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దళితుల ఆత్మ గౌరవాన్ని కించపరచలని చూస్తే దాడి చేసిన వారికి తగిన బుద్ధి చెప్తారన్నారు. ఇప్పటికైనా అగ్రవర్ణ వ్యక్తిని తక్షణమే అరెస్టు చేసి జైలుకు పంపించి న్యాయం చేయాలని కోరుతున్నాం ఈ జిల్లాలో ఏ దళిత విలేకరిపై దాడి జరగలేదు ఈ ఇలా దాడి చేయడం ఇది మొదటిసారి ఇట్లాంటి దాడులను చేయడం అనేది దుర్మార్గమైన చర్య అని భవిష్యత్తులో ఇట్లాంటి దాడులు చేయకుండా ఉండాలంటే దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం. లేనియెడల దళితులతో కలిసి అన్ని సంఘాలతో వివిధ రాజకీయ రాజకీయ పార్టీల నాయకులతో మేధావులతో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జన్నే యుగేందర్ నాయకులు గురుకుంట్ల కిరణ్ పుల్యాల సురేష్ టేకుమట్ల మండల అధ్యక్షులు మారపల్లి కొమురయ్య ఘన్పూర్ మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ లు పాల్గొన్నారు.

# యువత సాంకేతిక చరిత- మా రాజీవ్ గాంధీ ఘనత బుసన గారి.స్వామి

## తుక్కుగూడ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు - బుసనగారి. స్వామి



( హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి ఆగస్టు 20:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ పార్టీ ఆఫీస్ లో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.. మహేశ్వరం మండల్ క్రిస్టియన్ మైనార్టీ కోఆర్డినేటర్ బుసన గారి స్వామి మాట్లాడుతూ... నేటి యువత సాంకేతిక చరిత్ర మా రాజు గాంధీ ఘనత భర్త వానికి సరికొత్త సాంకేతిక దిశా నిర్దేశం చేసిన మహోన్నత వ్యక్తి రాజు అంటూ అన్నారు రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమంలో రామచందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ , పాండు నాయక్ మాజీ ఎంపీపీ మరియు సర్పంచ్ హర్షగూడ, వత్తుల నారాయణ ఎస్సి సెల్ ఉప అధ్యక్షుడు మహేశ్వరం నియోజకవర్గం, కప్పల రాజు ఎస్సి సెల్ అధ్యక్షుడు , , బొల్లెపాక జంగయ్య ఎస్సి సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మహేశ్వరం మండలం, బాట రాజు తుక్కుగుడ పట్టణ ఎస్సి సెల్ ఉప అధ్యక్షుడు, కుమార్ ఉప సర్పంచ్ సుభాన్ పూర్, బ్యాగరి మహేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది

# పెద్దపులి నాగారం గ్రామంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

## రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం ఆవుల యాదయ్య మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



( హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి ఆగస్టు20:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గణపురం రాజు ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య పాల్గొని స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య అన్నారు. రాజీవ్ గాంధీ జయంతి నీ పురస్కరించుకొని గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పెద్దపులి నాగారం గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ,దేశ ఆధునీకరణకు యువత సాధికారతకు ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ యొక్క కార్యక్రమంలో.. మాజీ సర్పంచ్ కావలి దశరథ,కుండే ఈశ్వరయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వైస్ ప్రెసిడెంట్ ఎండి అన్వర్ ఖాన్, మాజీ వార్డు సభ్యులు కొత్తపల్లి సిద్ధులు గౌడ్, మాజీ వార్డు సభ్యులు గాజులపల్లి నరసింహ, యువ నాయకులు చిక్కిరి శ్రీకాంత్, తో పాటు కార్యకర్తల అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# తుమ్మలూరు గ్రామంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

## - రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం ఉప సర్పంచ్ సంగారెడ్డి

## - తుమ్మలూరు గ్రామం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



( హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి ఆగస్టు20:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ సీనియర్ నాయకుడు ఆమనగంటి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి మాజీ వార్డ్ నెంబర్ శ్రీధర్ రెడ్డి .. కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీ మెంబర్ కట్టగల కృష్ణ పెద్దమ్మ వినోద్ కుమార్ ఫాలోజు శివా చారి జెనిగే జగదీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొని స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని తుమ్మలూరు సీనియర్ నాయకుడు ఆమనగంటి ప్రశాంత్ రెడ్డి అన్నారు. రాజీవ్ గాంధీ జయంతి నీ పురస్కరించుకొని గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి తుమ్మలూరు గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ,దేశ ఆధునీకరణకు యువత సాధికారతకు ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు.

# గిన్నిస్ బుక్ రికార్డులో వరంగల్ జిల్లా కరాటే మాస్టర్ లకు స్థానం

ఆగస్టు 20,2026 హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్ హన్మకొండ

చెన్నైలో వరల్డ్ కరాటే మాస్టర్స్ అసోసియేషన్ (డబ్ల్యూకేఎంఏ) ఎస్ బాలమురుగన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆల్ టైం రికార్డ్స్ లో వరంగల్ అనుమకొండ జిల్లా కు చోటు కరాటే బుడోకాన్ ఇంటర్నేషనల్ వరల్డ్ కు చెందిన విద్యార్థులు దామెర శంకర్ బ్లాక్ బెల్ట్. పాశం దేవయ్య బ్లాక్ బెల్ట్ లు వారు నిర్వహించిన గిన్నిస్ వరల్డ్ రికార్డులో విజయం సాధించినారు. వీరిని తెలంగాణ రాష్ట్ర బుడోకాన్ కరాటే ఇంటర్నేషనల్ వరల్డ్ అధ్యక్షులు బి చంద్రశేఖర్ రెడ్డి ఉపాధ్యక్షులు నమిండ్లశ్రీనివాస్. పాండ దినేష్. ఏం రవి దుర్గాప్రసాద్ అభినందించారు






RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# స్వర్గీయ రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివి

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకన్న యాదవ్

హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల ( ప్రతినిధి)
మండల కేంద్రములో మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 82వ జయంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పచ్చిపాల వెంకన్న యాదవ్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి, రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను, సంస్కరణ లను కొనియాడారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడువెంకన్నమాట్లాడుతూ యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించడం ద్వారా యువతను ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములను చేశారు. భారతదేశంలో కంప్యూటర్, టెలికమ్యూనికేషన్ మరియు సాంకేతిక రంగాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి, దేశాన్ని ఆధునిక సాంకేతిక యుగం వైపు నడిపించారని అన్నారు. డిజిటల్ , టెలికాం విప్లవానికి పునాది వేసి, భవిష్యత్ భారతదేశానికి సాంకేతిక అభివృద్ధి దిశను చూపించారని తెలిపారు. విద్య, శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి ప్రోత్సాహం అందించి, ఆధునిక భారత నిర్మాణంలో యువత పాత్రను బలపరిచారని అన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేసి, గ్రామీణ ప్రజలకు స్థానిక పాలనలో మరింత భాగస్వామ్యం కల్పించాలనే ఆలోచనకు బలమైన పునాది వేశారు అని కొనియాడారు. ఈ



కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, చీూఖ× మరియు ఇతర అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యురాలిగా శనిగరపు అనిత

హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్ హన్మకొండ
హన్మకొండ, ఆగస్టు 20: హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యురాలిగా 56వ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శనిగరపు అనిత నియమితులయ్యారు. గురువారం హన్మకొండలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. పార్టీ బలోపేతానికి అనిత అందిస్తున్న సేవలను గుర్తించి జిల్లా కార్యవర్గ సభ్యురాలిగా అదనపు బాధ్యతలు అప్పగించినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. 56వ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కొనసాగుతూనే జిల్లా కార్యవర్గ సభ్యురాలిగా పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా కాంగ్రెస్ నాయకులు కాడారి రణధీర్, పోలేపల్లి బుచ్చిరెడ్డి, సమ్మెట మహేష్ గౌడ్,



రాయపురం సాంబయ్య, ఇల్లందుల ఎలిశా తదితరులు పాల్గొని అనితకు శుభాకాంక్షలు తెలిపారు.

# హన్మకొండలో ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గారి 82వ జయంతి వేడుకలు

- డీసీసీ భవన్, ఎంజీఎం సెంటర్‌లలో నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు.

- ఆధునిక భారత సాంకేతిక విప్లవానికి రాజీవ్ గాంధీ గారే ఆద్యుడు: డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి.

హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్ హన్మకొండ
భారతదేశ మాజీ ప్రధానమంత్రి, భారతరత్న రాజీవ్ గాంధీ గారి 82వ జయంతి వేడుకలను హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి నేతృత్వంలో హన్మకొండలోని డీసీసీ కార్యాలయం మరియు ఎంజీఎం సెంటర్ లలో ఈ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.
ఈ సందర్భంగా డీసీసీ భవన్‌లో ఆయన చిత్రపటానికి, ఎంజీఎం సెంటర్ లోని రాజీవ్ గాంధీ గారి విగ్రహానికి డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ అయ్యూబ్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, శాసనసభ్యులు కె.ఆర్.నాగరాజు, టీపీసీసి మహిళా అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, మాజీ ఎమ్మెల్సీ పుల్లా పద్మావతి, వరంగల్ మార్కెట్ ఛైర్మన్ పులి ప్రియాంక, ాజ జాతీయ కార్యదర్శి శ్రీమతి సాగరిక రావు గారు , చైర్మన్లు అజీజ్ ఖాన్, టీపీసీసి జనరల్ సెక్రెటరీ బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, అనుబంధ సంఘాల



చైర్మన్లు తదితరులు కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ.. 21వ శతాబ్దపు ఆధునిక భారతదేశ నిర్మాణానికి, దేశంలో నేడు మనం చూస్తున్న ఐటీ, టెలికాం, కంప్యూటర్ విప్లవానికి రాజీవ్ గాంధీ గారే బీజం వేశారని కొనియాడారు రాజీవ్ గాంధీ గారి జన్మదినాన్ని దేశవ్యాప్తంగా మనం 'సద్భావనా దివస్' గా జరుపుకుంటున్నామని, దేశంలో శాంతి, ఐక్యత, మతసామరస్యాన్ని పెంపొందించడమే ఈ రోజు యొక్క ముఖ్య ఉద్దేశం. రాజీవ్ గాంధీ గారు కేవలం ఒక ప్రధానమంత్రి మాత్రమే కాదని, 21వ శతాబ్దపు ఆధునిక భారతదేశానికి ఆయన ఆద్యుడు. కేవలం 40 ఏళ్ల చిన్న వయస్సులోనే దేశ ప్రధానమంత్రి బాధ్యతలు స్వీకరించి, భారతదేశాన్ని ఆధునిక అగ్రరాజ్యాల సరసన నిలబెట్టేందుకు రాత్రింబవళ్లు శ్రమించిన వీరుడు ఆయన.
యువత దేశ రాజకీయాల్లో భాగస్వాములు కావాలని 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన మహోన్నత నాయకుడని, పంచాయతీ రాజ్ వ్యవస్థ ద్వారా గ్రామాలకు అధికారాలను వికేంద్రీకరించి, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని గుర్తుచేశారు. దేశ ఐక్యత, మతసామరస్యం కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన అమరవీరుడు రాజీవ్ గాంధీ అని, ఆయన ఆశయ సాధన కోసం కాంగ్రెస్ శ్రేణులంతా కట్టుబడి పనిచేయాలని ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గారు పిలుపునిచ్చారు

ALLADI RAMU
OFFICE @ PA to ENGALA
#EngalaVenkatramReddy
#HanumakondaDCC

# గంగదేవిపల్లి అభివృద్ధిపై అధికారుల అధ్యయనం

## ప్రజల భాగస్వామ్యంతో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పరిశీలన

గీసుగొండ, ఆగస్టు 20 హైదరాబాద్ ఎస్టేట్:
గ్రామాభివృద్ధిలో ప్రత్యేక గుర్తింపు పొందిన జాతీయ ఆదర్శ గ్రామం గంగదేవిపల్లిని డాక్టర్ ఎంసీఆర్ హెచ్ఆర్‌డీ ఇన్‌స్టిట్యూట్, హైదరాబాద్ ద్వారా ఐఎస్‌టీఎంలో శిక్షణ పొందుతున్న డైరెక్ట్ రిక్రూట్ స్టెనోగ్రాఫర్ల బృందం అధ్యయన పర్యటనలో భాగంగా సందర్శించింది. గ్రామంలో ప్రజల భాగస్వామ్యంతో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను బృంద సభ్యులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్పంచ్ కూసం స్వరూపరమేష్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న గ్రామాభివృద్ధి కార్యక్రమాలు, వివిధ వర్గాల ప్రజల సమన్వయం, గ్రామ పాలనలో ప్రజల భాగస్వామ్యంపై అధికారులు వివరాలు సేకరించారు. ఆరోగ్యం, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్య, గృహ నిర్మాణం, మహిళా సంఘాలు, ఉపాధిజీవనోపాధి, పంచాయతీ పాలన, సామాజిక అభివృద్ధి తదితర అంశాల్లో గ్రామస్థులు నిర్వహిస్తున్న కార్యక్రమాలను పరిశీలించారు. గ్రామాభివృద్ధికి సంబంధించి వివిధ వర్గాల ప్రజలు, కమ్యూనిటీ ప్రతినిధులు, గ్రామ




నాయకులతో అధికారులు నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రజల భాగస్వామ్యం, వివిధ వర్గాల మధ్య సమన్వయం, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గంగదేవిపల్లి గ్రామ అభివృద్ధి ప్రస్థానం, ప్రజల భాగస్వామ్యంతో వివిధ రంగాల్లో సాధించిన ప్రగతి, గ్రామంలో అమలు చేస్తున్న విధానాల గురించి సర్పంచ్ కూసం స్వరూపరమేష్ బృంద సభ్యులకు వివరించారు. అధ్యయన పర్యటనలో డాక్టర్ ఎంసీఆర్ హెచ్ఆర్‌డీఐ కన్సల్టెంట్ సాకా వెంకటేశ్వరరావు, ఎంపీడీవో కృష్ణవేణి, హౌసింగ్ డిప్యూటీ ఈసీ, ఈస్వే ఏపీఎం విష్ణువర్ధన్, ఐఎస్‌టీఎం కోర్సు మేనేజర్ జితేందర్ భాటి, కోర్సు కోఆర్డినేటర్ సురేంద్ర, సూర్యకిరణ్, వడ్డిరాజు, జిల్లా శిక్షణ కేంద్రం గైడ్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డి, సీనియర్ నాయకుడు రేవూరి ప్రకాశ్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

## : ఎమ్మెల్యే KR నాగరాజు గారు...

హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్ హన్మకొండ
సీఎం రేవంత్‌రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి గారిపై ఇటీవల చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు గురువారం డీసీసీ భవన్లో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ గారి




ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో పెద్దలను గౌరవించడం తమ సంస్కృతిలో భాగమని పేర్కొన్నారు. కుటుంబ విషయాలను బహిరంగంగా ప్రస్తావిస్తూ రాజకీయ వ్యాఖ్యలు చేయడంపై మండిపడ్డారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసే ముందు సంబంధిత నాయకులు ఒకటికి రెండుసార్లు పునరాలోచించుకోవాలని సూచించారు. గతంలో పార్టీ అధిష్టానం సూచనల మేరకు తాము మౌనంగా ఉన్నామని తెలిపారు. అయితే ఇకపై సీఎం, మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే నాగరాజు గారు హెచ్చరించారు. పార్టీ నాయకులు పరస్పర గౌరవాన్ని కాపాడుకుంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య గారు, మాజీ మేయర్ గుండు సుధారాణి గారు, హన్మకొండ జిల్లా డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంటకట్రంరెడ్డి గారు, వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ గారు, జిల్లా ముఖ్య నాయకులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ నగర్ వాసులకు ఇంటి పట్టాలు ఇవ్వాలి

## 30 ఏళ్లుగా నివసిస్తున్న పేదలకు ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలి

## : మధుసూదనాచారి, వినయ్ భాస్కర్

హనుమకొండ, ఆగస్టు 20 హైదరాబాద్ ఎస్టేట్:
కాజీపేట వైఎస్సార్ నగర్‌లో సుమారు 30 ఏళ్లుగా నివసిస్తున్న పేద కుటుంబాలకు ఇంటి పట్టాలు కేటాయించి, ప్రభుత్వమే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి,



ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ డిమాండ్ చేశారు. కాలనీ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతూ గురువారం హనుమకొండ జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైఎస్సార్ నగర్‌లో దాదాపు 100 కుటుంబాలు మూడు దశాబ్దాలుగా నివాసం ఉంటున్నాయని, పలువురికి ఇంటి నంబర్లు, విద్యుత్ బిల్లులు కూడా ఉన్నాయని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాలనీ ప్రజలకు అండగా నిలిచి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గడపకు అందించామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్సార్ నగర్‌లో నివసిస్తున్న పేదలను ఖాళీ చేయించే ప్రయత్నాలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. నగర నడిబొడ్డున ఉన్న కాలనీపై అధికార పార్టీ నేతల కన్ను పడిందని, పేదలను ఖాళీ చేయించి కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే అండదండలతో కాంగ్రెస్ నాయకులు కాలనీ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. కాలనీ ఖాళీ చేయకపోతే బుల్డోజర్లతో ఇళ్లను కూల్చివేస్తామని బెదిరిస్తున్నారని వారు ఆరోపించారు. దీంతో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు, గర్భిణులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. దశాబ్దాలుగా అక్కడే నివసిస్తున్న పేద కుటుంబాల నివాస భద్రతకు ప్రభుత్వం హామీ ఇవ్వాలని కోరారు. ఎడబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇప్పిస్తామంటూ హామీలు ఇస్తూ కాలనీ ప్రజలను ఖాళీ చేయించే ప్రయత్నాలు జరుగుతున్నాయని వారు విమర్శించారు. ముందుగా కాలనీ వాసులకు ఇంటి పట్టాలు కేటాయించి, ప్రత్యామ్నాయ నివాస సౌకర్యం కల్పించిన అనంతరం ప్రభుత్వమే సొంత ఖర్చుతో ఇళ్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్ నగర్ ప్రజల సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి న్యాయం చేయాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని మధుసూదనాచారి, వినయ్ భాస్కర్ హెచ్చరించారు.

# ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

## కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి..

## కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలి

హనుమకొండ, ఆగస్టు 20 హైదరాబాద్ ఎస్టేట్:
ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, రైల్వే కోచ్




ఫ్యాక్టరీలో స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించాలని కోరింది. దేశంలో, రాష్ట్రంలో నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం హనుమకొండ కలెక్టరేట్ ఎదుట సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాలో డీవైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకపోవడంతో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. ఖాళీ పోస్టులను గుర్తించి తక్షణమే నియామక ప్రక్రియ చేపట్టాలని కోరారు. కాంట్రాక్టు పద్ధతిలో ఏళ్లుగా పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో స్థానిక యువతకు తగిన ప్రాధాన్యం ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సముద్రాల అనిల్, జిల్లా అధ్యక్షుడు కూరుకు రంజిత్, ఉపాధ్యక్షుడు చిలుక జంపన్న, సహాయ కార్యదర్శి పల్లెపు ప్రవీణ్, జిల్లా కమిటీ సభ్యులు జయంతి, పవన్, మంద అజయ్, ఏసు, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజా పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం....

## - ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు.

## - దేశంలోనే మొట్ట మొదటి సారిగా ఉచిత సన్న బియ్యం పంపిణి చేపట్టిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం.

## - 13వేల 800కోట్ల ఖర్చుతో 3కోట్ల 10లక్షల మందికి ఉచిత సన్న బియ్యం పంపిణి.





ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి... స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని గుడిసెలు లేని నియోజకవర్గంగా మార్చాలి అనే లక్ష్యంతో అత్యంత పారదర్శకంగా రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. చిల్పూర్ మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనుల ప్రారంబొత్సవానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 33లక్షల 60వేల రూపాయలతో నూతనంగా నిర్మించిన అంతర్గత సిసి రోడ్లను ప్రారంభోత్సవంతో పాటు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం చిల్పూర్ మండలానికి సంబందించిన లబ్ధిదారులకు కొత్త డిజిటల్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..... చిల్పూర్ మండల కేంద్రంలోనే మండల కార్యాలయాల నిర్మాణం జరుగుతుందని ఎవరో ఏదో చెప్పారని ఆగం కావద్దని అన్నారు. నెల రోజులలోపు మండల కార్యాలయాల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు హామీ ఇచ్చారు. చిల్పూర్ గ్రామంలో నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన ఈ రెండున్నర ఏళ్లలో 2కోట్ల 72లక్షల అభివృద్ధి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామంలో సిసి రోడ్లు, ఇందిరమ్మ ఇండ్లు, 2వివో భవనాలతో పాటు అనేక అభివృద్ధి పనులు చేసినట్లు వెల్లడించారు. చిల్పూర్ మండల కేంద్రంలో అతి త్వరలోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కూడా మంజూరు కాబోతుందని తెలిపారు. బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధితో పాటు చిల్పూర్ గ్రామంలో ఇంకా చేయాల్సిన అభివృద్ధి పనులు ఉన్నాయని అన్నారు. నియోజకవర్గంలో గ్రామ గ్రామాన అభివృద్ధి పనులు చేయడమే నా ప్రధాన లక్ష్యం అని తెలిపారు. దేశంలోనే మొట్ట మొదటి సారిగా సన్న బియ్యం పంపిణి చేసిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమే అని చెప్పారు. తెలంగాణ చేపట్టిన సన్న బియ్యం పంపిణి కార్యక్రమం ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 13వేల 800కోట్ల ఖర్చుతో కోటి 06లక్షల రేషన్ కార్డుల ద్వారా 3కోట్ల 10లక్షల మందికి ఒక్కరికి 6కిలోల చొప్పున ఉచిత సన్న బియ్యం పంపిణి చెస్తున్నట్లు పేర్కొన్నారు. అత్యున్నత భద్రతా ప్రమాణాలతో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా డిజిటల్ రేషన్ కార్డులను పంపిణి చేస్తుందని అన్నారు. ఈ రేషన్ కార్డులపై ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలని బీజేపీ వాళ్ళు అంటున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దొడ్డు బియ్యం ఇస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం సన్న బియ్యం పంపిణి చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం వేల కిట్ల ఖర్చుతో చేపట్టే కార్యక్రమానికి మోడీ ఫొటో ఎలా పెడతారని ప్రశ్నించారు. పేద ప్రజల కడుపు నింపాలనే ఆలోచన కేంద్ర ప్రభుత్వానికి ఉంటే దేశ వ్యాప్తంగా సన్న బియ్యం పంపిణి చేయాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. పేద ప్రజల పక్షాన, రైతుల పక్షాన, మహిళల పక్షాన నిలబడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలఆశీర్వాదం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అనిత, తహసీల్దార్, వివిధ గ్రామాల సర్పంచులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం



ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్షులు బచ్చు వంశీకృష్ణ, ప్రధాన కార్యదర్శి కొమ్మ నటరాజ్, కోశాధికారి డాక్టర్ వినయ్ లు తెలిపారు. మహాలక్ష్మి డెంటల్ కేర్ సహకారంతో నిర్వహించే ఈ శిబిరంలో ప్రముఖ నేత్ర వైద్య నిపుణులచే కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్య సలహాలు అందించనున్నట్లు పేర్కొన్నారు.

శిబిరంలో కంటి పరీక్షలు, దృష్టి పరీక్షలు, కళ్లజోడు అవసరాన్ని గుర్తించడం, ఉచిత మందుల పంపిణీతో పాటు కంటి సంబంధిత సమస్యలపై వైద్యుల సూచనలు అందించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, విద్యార్థులు, కంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బచ్చు వంశీకృష్ణ కోరారు. కంటి ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా సమస్యలు తలెత్తిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా లయన్స్ క్లబ్ నిరంతరం సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందని, భవిష్యత్తులోనూ మరిన్ని ఉచిత వైద్య సేవా కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఈ శిబిరానికి వచ్చే ప్రజలు తమ కంటి సమస్యలను వైద్యులకు వివరించి అవసరమైన పరీక్షలు చేయించుకోవాలని, ఆరోగ్యకరమైన కంటి చూపు కోసం వైద్యుల సూచనలు పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాల్లో భాగంగా నిర్వహిస్తున్న ఈ ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు పెద్ద సంఖ్యలో వినియోగించుకోవాలని అధ్యక్షులు బచ్చు వంశీకృష్ణ పిలుపునిచ్చారు.

# ఎస్.ఆర్.వీకే పాఠశాల పూర్వ విద్యార్థులు, ఆర్థిక సహాయం అందజేత



మండలంలోని మైలారం గ్రామానికి చెందిన పల్లెం బోయిన బిక్షపతి ఇటీవల ప్రమాదవశాత్తు మృతి
చెందారు. బుధవారం
ఎస్.ఆర్.వీకే పాఠశాల పూర్వ విద్యార్థులు ఆయన చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు.
ఎస్ఆర్వీకే పాఠశాలలో ఉపాధ్యాయుడిగా సేవలందించిన పల్లెం బోయిన బిక్షపతి ఇటీవల మృతి చెందడం పట్ల ఎస్ఆర్వీకే పాఠశాల పూర్వ విద్యార్థులు, విద్యార్థులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తమకు విద్యాబుద్ధులు నేర్పి, జీవితంలో ముందుకు సాగేందుకు మార్గదర్శకత్వం వహించిన గురువును స్మరించుకుంటూ ఎస్ఆర్వీకే పాఠశాల విద్యార్థులందరూ కలిసి ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయం 41,500/-. అందించారు. గురువు పట్ల తమకున్న గౌరవం, కృతజ్ఞతలను చాటుతూ విద్యార్థులు చేసిన ఈ సేవా కార్యక్రమం అభినందనీయం. బిక్షపతి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. "గురువు భౌతికంగా దూరమైనాడ ఆయన నేర్పిన విద్య, చూపిన మార్గం విద్యార్థుల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతుంది."

# కుల గణన శాస్త్రీయంగా జరగాలి - డాక్టర్ పరికిపండ్ల అశోక్,




కులగనన పై స్పష్టత ఇవ్వాలని బీసీ దళపతి డాక్టర్ పరికిపండ్ల అశోక్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 14న కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్ లో జనగణన షెడ్యూల్లోని పదవ అంశంలో షెడ్యూల్ క్యాస్ట్/ షెడ్యూల్ ట్రైబ్/ కులం అని మాత్రమే పేర్కొన్నారని, ఓబీసీ/ ఎస్ ఈ బీ సీ వర్గాలను విడిగా ప్రస్తావించకపోవడంతో వారిలో ఆందోళన నెలకొంధని డా: అశోక్ అన్నారు. బుధవారం నాడు జడ్పీ సెంటర్ ప్రాంతంలోని సీక్వెల్ ఫంక్షన్ హాల్ లో బీసీ సంఘం నాయకులు మోర పాపారావు అధ్యక్షతన జరిగిన బీసీ చైతన్య సదస్సులో ప్రముఖ సామాజికవేత్త, బీసీ దళపతి డాక్టర్ పరికిపండ్ల అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొని బీసీ మ్యానిఫెస్టో పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓపెన్ ఎండెడ్ కుల నమోదు విధానం వల్ల ఎస్ఇసిసి -2011లో అక్షర దోషాలు, స్థానిక పేర్లు, పర్యాయపదాలు, ఉప కులాల పేర్ల తేడాలతో అనేక రకాల విభజనలు ఏర్పడ్డాయని గుర్తు చేశారు.

ప్రతి కులానికి ప్రత్యేక డిజిటల్ కోడ్ కేటాయించాలని, జాబితాలో లేని కులాల కోసం ధ్రువీకరణ వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ మేరకు ఆయన సోమవారం రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా, మరియు సెన్సెస్ కమిషనర్ మృత్యుంజయ కుమార్ నారాయణకు లేఖ రాశారు. వివిధ బీసీ కులాల సంఘ నాయకులతో కలిసి బీసీల వాటాను శాస్త్రీయంగా తేల్చాలని ప్రతి కులానికి ఒక యూనిక్ కోడ్ నెంబర్ను ఇస్తూ ఆ కులాలన్నింటినీ బీసీ కాలం పెట్టి అందులో చేర్చాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు.ద

బీసీ పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర నాయకులు సీనియర్ న్యాయవాది కొండ బత్తుల యాదగిరి మాట్లాడుతూ కుల గాన విధానం శాస్త్రీయంగా లేదని 2011లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాగే కులగన న చేస్తామని డొంక తిరుగుడు విధానాలతో బీసీలకు అన్యాయం చేసిందని, చైతన్యవంతులైన బీసీ ప్రజలు మరో మారు మోస పోవడానికి సిద్ధంగా లేరని, స్పష్టత & శాస్త్రీయత లేని కుల గణన విధానం మాపై రుద్దుతే ఈసారి తెలంగాణ రాష్ట్రం అగ్నిగుండం అవుతుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో వివిధ బీసీ ,కుల సంఘాల నాయకులు పరుసగా కత్తి నెహ్రూ, మోర కృష్ణ,గొంగర వెంకటనారాయణ, ఊరుగొండ సైదులు, =జీజ కృష్ణ, వేముల మల్లయ్య, పూలగాని శ్రీనివాస్ గౌడ్, గౌరిశెట్టి సత్యనారాయణ, అచ్చ శ్రీనివాస్, మంగలి సీతారాములు, అహ్మద్ పాషా, డాక్టర్ డేవిడ్ ఏలియా తదితరులు పాల్గొన్నారు.

# చల్లా ధర్మారెడ్డి హౌస్ అరెస్ట్..

## - రేవంత్ రెడ్డికి భయమెందుకు?

## - చల్లా ధర్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే.



నర్సంపేట బంద్ నేపథ్యంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.ప్రజల పక్షాన ప్రశ్నిస్తే నిర్బంధం.. ప్రభుత్వాన్ని నిలదీస్తే హౌస్ అరెస్ట్.. ఇదేనా కాంగ్రెస్ చెప్పుకునే ప్రజా పాలన? అని చల్లా ధర్మారెడ్డి ప్రశ్నించారు.నర్సంపేట ప్రజలు స్వచ్ఛందంగా బంద్‌కు పిలుపునిచ్చి నిరసన వ్యక్తం చేస్తుంటే.. ఉద్యమానికి మద్దతు తెలిపే నాయకులను పోలీసులు అడ్డుకోవడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమన్నారు. "విగ్రహం తొలగిస్తే చరిత్ర చెరిగిపోదు.. నాయకుడిని నిర్బంధిస్తే ప్రజల గొంతు మూగబోదు" అని చల్లా ధర్మారెడ్డి అన్నారు.ఉద్యమకారుడు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని తొలగించడం ద్వారా ఆయనపై ప్రజల్లో ఉన్న అభిమానాన్ని చెరిపేయలేరని స్పష్టం చేశారు. పెద్ది సుదర్శన్ రెడ్డి గారికి జరిగిన అవమానంపై ప్రజల్లో ఉన్న ఆగ్రహాన్ని అణచివేయడం ఎవరి తరం కాదన్నారు."నన్ను హౌస్ అరెస్ట్ చేయడం కాదు.. ప్రజాస్వామ్యాన్ని హౌస్ అరెస్ట్ చేయడమే. నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరు.. గొంతు నొక్కి ప్రజల ఆగ్రహాన్ని అణచలేరు" అని చల్లా ధర్మారెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే తన తప్పును సరిదిద్దుకుని పెద్ది సుదర్శన్ రెడ్డి గారి విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించాలని, అక్రమ నిర్బంధాలను నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఫోటోగ్రాఫర్స్ కమిటీ ఎన్నిక



శాయంపేట వెలుగు ఫోటోగ్రాఫర్స్ అధ్యక్షులుగా కొత్తపల్లి శ్రీకాంత్. ఉపాధ్యక్షులు మామిడి రాజు ప్రధాన కార్యదర్శి మామిడి భాస్కర్ కోశాధికారులు.గుండేటి కమలాకర్ మరియు నిమ్మల సాంబమూర్తి లను బుధవారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు సూర్యదేవర వీరన్న . మరియు కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

# డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ను పరామర్శించిన బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రాజు



బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ను నర్సంపేటలోని తన నివాసంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రాజు పరామర్శించారు. పరామర్శించిన అనంతరం పెండ్యాల రాజు మాట్లాడుతూ బీసీ ఉద్యమ నాయకుడు నర్సంపేట నియోజకవర్గంలో బీసీ లను ఏకతాటి పైకి తీసుకుని రావడానికి అనునిత్యం బీసీ ల హక్కుల కోసం పోరాడే బీసీ ఉద్యమ నాయకుడు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ అని అన్నారు. ఇటీవల బెంగళూరులో జరిగిన అఖిల భారత జాతీయ 11వ బీసీ మహాసభల కార్యక్రమంలో పాల్గొన్న డ్యాగల శ్రీనివాస్ ప్రమాదవశాత్తు కాలు జారి పడిపోవడంతో తలకు మరియు కాలుకు గాయాలు కావడం దురదృష్టకరమని బాధాకరం వ్యక్తం చేశారు. ఏది ఏమైనా డ్యాగల శ్రీనివాస్ కోలుకుని బీసీ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రాజు తో పాటు అంద్రు రత్నాకర్, తప్పెట లక్ష్మినారాయణ లు డ్యాగల శ్రీనివాస్ ను పరామర్శించారు.

# విద్యకు తొలి ప్రాధాన్యత..విద్యతోనే జీవితాల్లో మార్పు

## - మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ,



మంచిర్యాల జిల్లా, చెన్నూరు: చెన్నూరు మండలం కిష్టంపేట గ్రామంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ.1.45 కోట్ల వ్యయంతో చేపట్టిన రెనోవేషన్ పనులు పూర్తికావడంతో నూతనంగా నిర్మించిన మొదటి అంతస్తును రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రారంభించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే కళాశాలకు విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బోర్‌వెల్ ఏర్పాటు చేయించినందుకు మంత్రి వివేక్ వెంకటస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల పరిస్థితి బాగాలేదని తెలుసుకున్న వెంటనే స్పందించిన మంత్రి, అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఆదేశాలు జారీ చేసి కళాశాల రూపురేఖలు మార్చేందుకు సహకరించారని అన్నారు. కళాశాల అభివృద్ధికి అందించిన సహకారానికి మంత్రి, ఎంపీకి ధన్యవాదాలు తెలిపారు.మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. తన నియోజకవర్గంలో విద్యకు మొట్టమొదటి ప్రాధాన్యత ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. విద్యా రంగం అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు తాము ఎల్లప్పుడూ ముందుంటామని హామీ ఇచ్చారు.గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలన్నదే తమ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ.. కాకా వెంకటస్వామి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. విద్యతోనే మన జీవితాలనుమెరుగుపరుచుకోవచ్చని, విద్యార్థులకు నాణ్యమైన విద్యా వసతులు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు.విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, ప్రభుత్వ విద్యా సంస్థలను మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎంపీ వంశీకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# వేగం పెంచిన 'ధర్మన్'.. సెకండ్ షెడ్యూల్‌లో అడుగుపెట్టిన రజనీకాంత్

సూపర్ స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా, దర్శకుడు అశ్వత్ మరిముత్తు తెరకెక్కిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ధర్మన్' సినిమా షూటింగ్ వేగం పుంజుకుంది. ఈ చిత్రం రెండో షెడ్యూల్ చిత్రీకరణ నేడు ప్రారంభమైనట్టు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాను సీనియర్ నటుడు కమల్ హాసన్ తన సొంత నిర్మాణ సంస్థ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న విషయం తెలిసిందే. షూటింగ్ ప్రారంభంపై చిత్ర నిర్మాణ సంస్థ సోషల్ మీడియా వేదికగా ఒక ప్రత్యేక వీడియో క్లిప్‌ను పంచుకుంది. "ది డెడ్లీ డాక్టర్.. 'ధర్మన్' షెడ్యూల్ 2 మొదలైంది, ఇది ఒక లెజెండరీ" అంటూ పోస్ట్ చేసింది. విడుదల చేసిన వీడియోలో సూపర్ స్టార్ రజనీకాంత్ సెట్స్‌లో ఉండగా, దర్శకుడు అశ్వత్ మరిముత్తు ఆయనతో చర్చిస్తున్న దృశ్యాలు కనిపించాయి. ఈ అప్‌డేట్‌తో అభిమానుల్లో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ఈ ప్రాజెక్ట్ ప్రకటించినప్పటి నుంచి సినిమాపై భారీ ఆసక్తి నెలకొంది. ఈ ఏడాది జూన్‌లో చిత్ర యూనిట్ ఒక మేకింగ్ వీడియోను విడుదల చేసింది. అందులో సినిమా కోసం రజనీకాంత్ లుక్‌ను ఎలా ఫైనల్ చేశారో చూపించారు. దర్శకుడు అశ్వత్ మరిముత్తు సైతం "ఇదే హెయిర్ స్టైల్, ఇదే లుక్" అంటూ రజనీ కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. అంతకుముందు "ది ఓజీ స్వాగ్" పేరుతో విడుదలైన మరో వీడియోలో ఫస్ట్ లుక్ కోసం రజనీకాంత్ కాస్ట్యూమ్స్, యాక్సెసరీస్ ఎంపిక చేసే విధానాన్ని, కమల్ హాసన్ కూడా సెట్స్‌కు వచ్చి రజనీతో ముచ్చటించడం వంటి సన్నివేశాలు చూపించారు.

ఈ చిత్రంలో రజనీకాంత్ ఒక డాక్టర్‌గా నటిస్తూ, సమాజంలోని నేరస్థులను ఎదుర్కొనే పాత్రలో కనిపించనున్నారు. గతంలో సినిమా టైటిల్ ప్రకటిస్తూ కమల్ హాసన్ "ధర్మమే వెల్లుమ్!" (ధర్మమే గెలుస్తుంది) అని ట్వీట్ చేశారు. విడుదలైన టైటిల్ పోస్టర్‌లో రజనీకాంత్ ఆపరేషన్ థియేటర్‌లో స్కాల్‌పెల్ పట్టుకుని, ఒక రౌడీ షీటర్ శరీరంపై కాలు వేసి నిలబడినట్టుగా కనిపించడం సినిమాపై క్యూరియాసిటీని పెంచింది. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా, నికేత్ బొమ్మి సినిమాటోగ్రాఫర్‌గా, ప్రదీప్ ఇ. రాఘవ్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీతలు అన్బరివ్ స్టంట్స్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. కమల్ హాసన్, ఆర్. మహేంద్రన్ ఈ సినిమాను నిర్మిస్తుండగా, ఎస్. డిస్నీ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.




# నా బాధను మరిపించిన మహానుభావుడు ఈవీవీ

## : నటుడు బాబూ మోహన్



బాబూ మోహన్ .. కామెడీని తనదైన స్టైల్లో పరుగులు పెట్టించిన నటుడు. అప్పటివరకూ లేని ఒక డైలాగ్ మాడ్యులేషన్ .. బాడీ లాంగ్వేజ్ ను బాబు మోహన్ పరిచయం చేశారు. ఊతపదాలను మళ్లీ ఉత్సాహపరిచిన నటుడాయన. ఒకానొక దశలో బాబూ మోహన్ లేని సినిమా అంటూ ఉండేది కాదు. పోస్టర్ పై ఆయన కనిపిస్తేనే థియేటర్స్ కి వెళ్లిన అభిమానులు ఉన్నారు. అలాంటి బాబు మోహన్, తాజాగా సుమన్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో, తన గురించిన అనేక విషయాలను గురించి ప్రస్తావించారు. " మా అమ్మ చనిపోయినప్పుడు నాకు తెలియదు. కానీ మా అబ్బాయి చనిపోయినపుడు మాత్రం ఆ బాధను తట్టుకోలేకపోయాను. నేను కూడా చనిపోవాలని అనుకున్నాను. మా బాబు చనిపోయిన తరువాత నేను 3 నెలల పాటు ఇంట్లో నుంచి బయటికి రాలేదు. ఒక రోజున నేను బయటికి వచ్చినప్పుడు, అదే వీధిలో ఉండే ఈవీవీగారు నన్ను చూశారు. ఆ సమయంలో ఆయన 'ఎవడిగోల వాడిది' సినిమా కోసం సన్నాహాలు చేసుకుంటున్నారు. 50 రోజుల పాటు షూటింగ్ కోసం, మర్నాడు 'బ్యాంకాక్' వెళ్లనున్నారు. " ఈవీవీ గారు నన్ను చాలా ఆప్యాయంగా పలకరించారు. సంపాదించిన పేరు చాలు .. డబ్బు చాలు .. అసలు నాకు బ్రతకాలని లేదు అంటూ నేను మాట్లాడాను. ఆయన ఏమోననుకున్నారో తెలియదు గానీ, వెంటనే బ్యాంకాక్ కి నాకు టికెట్ వేయించారు. నేను వారిస్తున్నా వినిపించుకోకుండా, ఆ మరునాడు నన్ను వెంటబెట్టుకుని బ్యాంకాక్ తీసుకుని వెళ్లారు. 46వ రోజున నా పోర్షన్ అయిపోయింది. ఈ 46 రోజులలో నన్ను మామూలు మనిషిని చేసి పంపించారు. నా బాధను మరిపించి .. నన్ను మామూలు మనిషిని చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది" అని ఆయన అన్నారు.

# RC17 హీరోయిన్ రేసులో సారా ఎంట్రీ!

రామ్‌చరణ్, సుకుమార్ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న =జ17పై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. రంగస్థలం తర్వాత ఈ ఇద్దరూ కలిసి చేస్తున్న సినిమా కావడంతో కథ, టెక్నికల్ అంశాలతో పాటు కాస్టింగ్ కూడా ఇంట్రెస్టింగ్ గా మారింది. ముఖ్యంగా హీరోయిన్ విషయంలో ఇప్పటివరకు పలువురు హీరోయిన్ల పేర్లు తెరపైకి రావడం డిస్కషన్‌కు దారితీస్తోంది. తాజాగా ధురంధర్‌తో గుర్తింపు తెచ్చుకున్న సారా అర్జున్ పేరు బలంగా వినిపిస్తుండటంతో అసలు హీరోయిన్ ఎంపిక వెనుక సుకుమార్ ఆలోచన ఏంటనే ప్రశ్న మొదలైంది. ఇప్పటివరకు RC17 హీరోయిన్‌గా కియారా అద్వానీ, రష్మిక మందన్న, రుక్మిణి వసంత్ వంటి పేర్లు వినిపించాయి. వీరిలో ఒక్కొక్కరికి ఒక్కో రకమైన మార్కెట్, ఇమేజ్, యాక్టింగ్ స్కిల్స్ ఉన్నాయి. కియారా అద్వానీకి అయితే రామ్‌చరణ్‌తో ఇప్పటికే వర్క్ చేసిన ఎక్స్‌పీరియెన్స్ కూడా ఉంది. రష్మికకు పాన్ ఇండియా స్థాయిలో మంచి క్రేజ్ ఉంది. రుక్మిణి వసంత్ కూడా యాక్టింగ్ కు ప్రాధాన్యమున్న పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోంది. ఈ నేపథ్యంలో కొత్తగా సారా పేరు తెరపైకి రావడం ఆసక్తికరమైన పరిణామంగా మారింది. అయితే సుకుమార్ సినిమాల్లో హీరోయిన్ ఎంపికను కేవలం స్టార్ ఇమేజ్, గ్లామర్ కోణంలోనే చూడటం కష్టం. ఆయన కథల్లో హీరోయిన్ క్యారెక్టర్ కు కథతో సంబంధం ఉండటంతో పాటు భావోద్వేగ పరమైన ప్రాధాన్యత కూడా కనిపిస్తుంటుంది. ఆర్య, రంగస్థలం, పుష్ప వంటి సినిమాలను గమనిస్తే హీరో జర్నీలో హీరోయిన్ క్యారెక్టర్ కు ప్రత్యేక స్థానం ఉండటం గమనించొచ్చు. అందుకే =జ17లో కూడా హీరోయిన్ ఎవరు అనే ప్రశ్నకు మించి.. ఆమె పాత్ర ఎలా ఉండబోతోందన్నది ఆసక్తికరంగా మారుతోంది. ఈ లెక్కన చూస్తే సారా అర్జున్ పేరు వినిపించడం వెనుక కొత్త జోడీపై ఆసక్తి మాత్రమే కాకుండా, పాత్రకు అవసరమైన యాక్టింగ్ ను పరిగణనలోకి తీసుకున్నారా అనే డిస్కషన్ కూడా మొదలైంది. రామ్‌చరణ్- సారా అర్జున్.. ఇప్పటివరకు కనిపించని కొత్త పెయిరింగ్ కావడం ఎక్స్‌ట్రా ఎట్రాక్షన్ గా మారొచ్చు. ధురంధర్ తర్వాత సారాకు వచ్చిన గుర్తింపును దృష్టిలో పెట్టుకుంటే, ఈ కాంబినేషన్ సినిమాకు నెక్స్ట్ లెవెల్ క్యూరియాసిటీని తీసుకురాగలదు. అయితే ఈ సినిమాలో ప్రస్తుతం హీరోయిన్ ఎంపికపై వినిపిస్తున్నవన్నీ ఇండస్ట్రీ వర్గాల్లో జరుగుతున్న డిస్కషన్సే. అఫీషియల్ అనౌన్స్‌మెంట్ వచ్చే వరకు సారా పేరు ఖరారైందని చెప్పడం తొందరపాటే అవుతుంది. కానీ ఒక విషయం మాత్రం స్పష్టమవుతోంది. RC17లో హీరోయిన్ సెలెక్షన్ రెగ్యులర్ కాస్టింగ్ డెసిషన్ కంటే ఎక్కువ ఆసక్తిని రేకెత్తిస్తోంది. చివరకు సుకుమార్ ఎవరిని ఎంచుకుంటారు? దాని వెనుక కథకు సంబంధించిన అసలు లెక్క ఏంటి? అన్నది తెలియాలంటే మరికొంత కాలం వేచి చూడాల్సిందే.



# నాకు అండగా ఆ ఇద్దరు హీరోలు

## : అనుపమ పరమేశ్వరన్



ప్రముఖ నటి అనుపమ పరమేశ్వరన్ తన సినీ జీవితంలో తనకు అండగా నిలిచే ఇద్దరు హీరోల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆమె, తాను మనసు బాగోలేనప్పుడు, కష్టకాలంలో ఉన్నప్పుడు తనను ఓదార్చే స్నేహితులు ఇండస్ట్రీలో ఉన్నారని తెలిపారు. వారిలో మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్, టాలీవుడ్ హీరో రామ్ పోతినేని ఉన్నారని వెల్లడించారు. తాను బాధలో ఉన్నప్పుడు గుర్తుకొచ్చే మొదటి పేరు దుల్కర్ సల్మాన్‌దేనని అనుపమ అన్నారు. "నేను ఎప్పుడు డల్‌గా ఉన్నా, దుల్కర్ నుంచి నాకు ఒక మెసేజ్ వస్తుంది. నేను బాధలో ఉన్న విషయం ఆయనకు ఎలా తెలుస్తుందో అని ఆశ్చర్యపోతాను. ఆయనతో కాసేపు మాట్లాడితే నా బాధ అంతా మాయమైపోతుంది" అని ఆమె వివరించారు.

దుల్కర్ తర్వాత, తాను ఎక్కువగా విశ్వసించే మరో వ్యక్తి టాలీవుడ్ హీరో రామ్ అని అనుపమ తెలిపారు. వీరిద్దరితో ఉన్న స్నేహబంధం తనకెంతో విలువైందని ఆమె పేర్కొన్నారు. గతంలో అనుపమ, దుల్కర్ కలిసి మలయాళ చిత్రం 'జోమోంటే సువిశేషంగళ్'లో నటించిన విషయం తెలిసిందే. ఇదే సందర్భంగా, తన గత ప్రేమ సంబంధంలో ఎదుర్కొన్న మానసిక వేధింపుల (నార్సిసిస్టిక్ అబ్యూజ్) గురించి కూడా ఆమె ప్రస్తావించారు. అలాంటి వ్యక్తులు ఇతరులను ఎప్పుడూ తమ నియంత్రణలో ఉంచుకోవాలని ప్రయత్నిస్తారని, ఇది చాలా నిశ్శబ్దంగా జరిగే వేధింపు అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.







